జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 13-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 591 పేజీలు: 4 వెల : రూ.7

# ఈ మాయలోడు..
# మామూలోడు కాదు!




**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 12 (వార్త):** ఆ యువతి మెడలో తాళి ఎలా వచ్చింది.. ఆ అమ్మాయిని ఊరు దాటించింది ఎవరు.. వజ్రపుకొత్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఏంటి.. పోలీస్ స్టేషన్లో రాజకీయం చేసింది ఎవరు.. మూడు రోజులు వారిద్దరూ ఎక్కడ ఉన్నారు.. తల్లిదండ్రులను దూరం చేసింది ఎవరు.. వజ్రపుకొత్తూరు పోలీసులు ఆ అమ్మాయి విషయంలో ఏం చేశారు.. స్టాంపు పేపరులో ఏం రాశారు.. అసలు మాస్టర్స్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో ఏం జరిగింది.. ఎంతమంది అమ్మాయిల జీవితాలతో ఆ మాస్టారు ఆడుకుంటున్నాడు.. గతంలో భార్య ఎందుకు విడిచిపెట్టింది.. రాజీకి యత్నిస్తున్న కానిస్టేబుల్ ఎవరూ.. అనేది పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఈ మాయలోడు మాస్టారు బి.మన్మధరావు అలియాస్ సుమిత్ క్రిమినల్ మైండ్ బయటపడే అవకాశం ఉంది.. అని బాధితురాలు తల్లిదండ్రులు చెబుతున్నారు. మొత్తం ఆధారాలతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో ఎస్పీ ముందు ఉంచేందుకు ఆ యువతి తల్లిదండ్రులు సిద్ధమవుతున్నారు. అలాగే తాను అతడి నుంచి ఎందుకు విడిపోవాల్సివచ్చింది.. తనను ఏవిధంగా హింసించేవాడు.. అతడిని పెళ్లి చేసుకున్న తర్వాత తాను పడిన కష్టాలు, విడాకులు ఇవ్వకుండా పెడుతున్న తిప్పలపై కూడా వివాహం మొదటి భార్య కూడా మరోసారి పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది.

## వీడిది క్రిమినల్ మైండ్..

బాతుపురంనకు చెందిన యువతి కాశీబుగ్గలో డిగ్రీ చదువుతూ మాస్టర్స్ కంప్యూటర్ సెంటర్‌లో కంప్యూటర్ విద్య నేర్చుకునేందుకు వచ్చేది. తనకు పెళ్లి అయిందని, భార్య వదిలేసిందని, నన్ను పెళ్లి చేసుకోవాలని, బాగా చూసుకుంటానని సానుభూతిమాటలు, మాయమాటలు చెప్పి ఆ యువతిని నమ్మబలికి కనుమ రోజున ఆమెను పలాస నుంచి విశాఖపట్నం వరకూ, అక్కడి నుంచి తన అక్క వారి ఇంటికైన మధ్యప్రదేశ్‌కు తీసుకుపోయాడు. అక్కడే ఆ అమ్మాయి మెడలో తాళి కట్టాడు. వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. మొత్తం ఫొటో కాకుండా కేవలం ఆమె మెడలో ఉన్న తాళి ఉన్న ఫొటోను మాత్రమే ఆ యువతి తల్లిదండ్రులకు పంపించాడు. అతడికి తొలుత వివాహం కావడంతో ఇద్దరు కలిసి ఉన్న ఫొటో అయితే తనకు ఇబ్బంది అవుతుందన్న ఉద్దేశంతో కేవలం ఆమె ఒక్క ఫొటో పంపించడం వెనుక మనోడి క్రిమినల్ మైండ్‌పై అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు, పెద్దమనుషుల సమక్షంలో 100 స్టాంప్ పేపరుపై నోట్ కూడా రాయించారు. ఆ యువతికి, తల్లిదండ్రులకు ఎటువంటి సంబంధం లేదని, తానే చూసుకుంటానని, వారి ఆస్తికి ఈ యువతికి లావాదేవీలు ఉండవని కూడా రాయించారు.





Stamp Duty Amount(Rs.) : 100
(One Hundred only)

(I) ఒప్పంద పత్రం

2026వ సంవత్సరం ఫిబ్రవరి నెల 03వ తేదిన

వ్రాయించుకున్నవారు : శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, ...

GG 0040332501


- ✻ మాస్టర్స్ కంప్యూటర్ సెంటర్‌లో మాస్టారు తీరుపై విమర్శలు
- ✻ ఓ యువతిని వశపరుచుకొని లేపుకెళ్లిన మహాముదురు
- ✻ అమ్మాయికి తాళికట్టి.. కేవలం ఆమె ఫొటోను తల్లిదండ్రులకు పంపిన ఘనుడు
- ✻ ఓ కానిస్టేబుల్ సాక్షిగా వజ్రపుకొత్తూరు పీఎస్‌లో రాజీకి యత్నం
- ✻ కేసు కట్టకుండా రూ.50వేలుకు ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపణలు
- ✻ పోలీసుల ముందే రూ.100లు స్టాంపు పేపర్‌పై రాతలు
- ✻ ఆధారాలతో ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న బాధితులు
- ✻ మోసగించిన కంప్యూటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలంటున్న బాధితురాలు

## కానిస్టేబుల్ సాక్షిగా వజ్రపుకొత్తూరు పీఎస్‌లో రాజీకి యత్నం

మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకోవడం ఏంటని నిలదీయాల్సిన వజ్రపుకొత్తూరు పోలీసులు రాజీకి యత్నించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ కానిస్టేబుల్ సాక్షిగా ఈ తతంగం జరగడం, స్టేషన్ అధికారి ముందే స్టాంపు పేపరుపై రాతకోతలు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే మిస్సింగ్‌కేసుగానే పోలీసులు కేసు కట్టారు తప్పా.. మోసగించిన వ్యక్తిపై ఇప్పటి వరకూ ఎందుకు చర్యలు చేపట్టకపోవడంపై అసలు ఏం జరుగుతుందన్న దానిపై అనుమానాలు కలుగుతున్నాయి. దీంతో బాధితులు జిల్లా ఎస్పీని ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

## నాలా ఎవరూ మోసపోవద్దు: బాధితురాలు

నేను మాస్టర్స్ కంప్యూటర్ సెంటర్ నిర్వాహకుడు మన్మధరావు చేతిలో మోసపోయానని, నాలా ఎవరూ మోసపోవద్దని, అతడికి శిక్ష పడాల్సిందేనంటూ ఆ యువతి 'జాతీయ వార్త' వద్ద వాపోయింది. తనను నమ్మించి మోసగించాడని, తాను చెప్పినట్టే వినాలని, తల్లిదండ్రుల వద్దకు వెళ్లకూడదని, పోలీస్‌స్టేషన్‌లో తాను చెప్పినట్టే మాట్లాడాలని, లేకుంటే తన జీవితం నాశనం అవుతుందని మాయమాటలు చెప్పడంతో తాను అతను చెప్పినట్టు మాట్లాడానన్నారు. మన్మధరావు మోసాలను మొదటి భార్య కూడా తన వద్ద పేర్కొందన్నారు. ఇలాంటి వాడికి శిక్ష పడాల్సిందేనని, నాలా మరో యువతి జీవితం నాశనం కాకూడదని వాపోయింది.



## సారవకోటలో రెండు ఎంపీటీసీ ఖాళీ స్థానాలు

### -ఉప ఎన్నికలపై అనిశ్చితి

**సారవకోట, ఫిబ్రవరి 12(వార్త):** సారవకోట మండలంలో ఖాళీగా ఉన్న రెండు ఎంపీటీసీ (వీూజ) స్థానాల భర్తీ విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మండలంలోని బద్రి ఎంపీటీసీ సభ్యుడు బాలచంద్ర రావు నాయుడు ఏడాదిన్నర క్రితం మృతి చెందగా, పెద్ద లంబ ఎంపీటీసీ సభ్యుడు మరణించి ఏడాది పూర్తైంది. వీరి మరణాలతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి ఆరు నెలలలోపు ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రక్రియ ప్రారంభం కాలేదు. ప్రజాప్రతినిధుల లేమితో ఆయా సెగ్మెంట్లలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామీణ సమస్యలను మండల స్థాయిలో ప్రస్తావించేందుకు ఎంపీటీసీ సభ్యుల పాత్ర కీలకమైనదిగా భావించబడుతుంది. అయితే ఈ ఖాళీలను దీర్ఘకాలంగా భర్తీ చేయకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్లక్ష్యంగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు, ఎన్నికల సంఘం ఈ విషయంపై త్వరితగతిన స్పందించి ఉప ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఖాళీగా ఉన్న ప్రజాప్రతినిధి స్థానాలను వెంటనే భర్తీ చేయడం ద్వారా ప్రజలకు సముచిత ప్రతినిధిత్వం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆర్టీసీలో కలపాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12(వార్త):** జాతీయ సార్వత్రిక సమ్మె కు శ్రీకాకుళంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ నందు అన్ని విభాగాలలో పని చేసే కార్మికులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఔట్ సోర్సింగు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యాలరావు మాట్లాడుతూ ఔట్ సోర్సింగు ఉద్యోగులను ఆర్టీసీలో కలపాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి నందు కాంట్రాక్టు వ్యవస్థతో రోజు రోజుకు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. లేబర్ డిపార్టుమెంటు నిర్ణయించిన జీతాలు అందించాలని కోరారు. కార్మికుడికి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే స్థానిక ఆర్టీసీ డిస్పెన్సరీలో వైద్యం అందేలా యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హైర్ బస్సు డ్రైవర్లు, ఆన్ కాల్ డ్రైవర్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ (పిటిడి) ఎంప్లాయుస్ యూనియన్ నాయకులు నానాజీ, త్రినాథ, ఎస్వీ రమణ, బాబూరావు, జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు/గౌరవాధ్యక్షులు టీ.తిరుపతిరావు, ఔట్ సోర్సింగు యూనియన్ రాష్ట్ర కోశాధికారి దాసరి కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రాజా, ట్రెజరీ నవీన్, రామ్మోహన్, శివ, వేణుగోపాల్, సతీష్, రాజారావు, జిల్లా మహిళా విభాగం నాయకురాలు సునీత, పుష్ప, ఈశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కూర్మారావును కలిసిన దళిత నాయకులు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12(వార్త):** శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతు కూర్మారావును గురువారం దళిత నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. వీరిలో అర్జి కోటి, అర్జి ఈశ్వరరావుచ తిరుపతి రావు, గణేష్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## బ్యాటరీ ఆటోను ప్రారంభించిన వజ్జ



**పలాస, జనవరి 12 (వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో పలాస మండలం తర్లాకోట పంచాయతీకి స్వచ్ఛంధ్రప్రదేశ్ లో భాగంగా స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిధులతో ఒక బ్యాటరీ ఆటో మంజూరు చేశారు. గురువారం ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు బ్యాటరీ ఆటోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలాస ఎంపిడివో కె వసంత కుమార్, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు, సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి




**మందస, ఫిబ్రవరి 12(వార్త):** లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని పలువురు నాయకులు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అఖిల భారత సమ్మె కార్మికులకు రూ.30వేలు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రతా చట్టం చేయాలని, స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మిక వ్యతిరేక, రైతు, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజా సమస్యలు పట్ల ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేసి, ప్రజలను మోసగిస్తే చూస్తూ సహించబోమని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు సోమనాథ్ కమిషన్ సిఫార్సు మేరకు సీటు ప్లస్ 50 ప్రకారం పంటలకు మద్దతు ధర చట్టబద్ధం చేయాలన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, సేకి యాక్సెస్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, గిరిజనులు వృత్తిదారుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు మట్ట ఖగేశ్వరరావు, కార్యదర్శి దిలీప్ కుమార్, ఉమా మహేశ్వర కళాసీ యూనియన్ అధ్యక్షుడు నల్ల షణ్ముఖరావు, జిల్లా రైస్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు టొంప లక్ష్మీనారాయణ, జోగారావు(సాయి జట్టు కళాసి), మార్పు మన్మధరావు(వంశధార జల సాధన అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు.

## సారాపై ఎక్సైజ్ అధికారులు దాడులు

**మందస, ఫిబ్రవరి 12(వార్త):** నాటుసారాపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మందస మండలంలోని అంబుగాం గ్రామశీ దాడులు చేసి, 900 లీటర్ల నాటు సారా తయారీకి ఉపయోగించే పులియ బెట్టిన బెల్లపు ఊటలు ధ్వంసం చేశారు. 20లీటర్ల నాటు సారాను సవర అర్జున్ అనే వ్యక్తి నుంచి స్వాధీన పరచుకొని అరెస్ట్ చేయడం జరిగిందని అధికారులు చెప్పారు. అతడికి నాటు సారా తయారీకి బెల్లం సరఫరా చేసిన మందసకు చెందిన బెల్లం వ్యాపారి మీద కూడా కేసు నమోదు చేశామన్నారు. కంచిలి మండలం ఎం.ఎస్.పల్లి గ్రామంలో బుడ్డెపు త్రినాథ్ అనే వ్యక్తి నుంచి 5లీటర్ల నాటుసారా, డోలగోవిందపురంనకు చెందిన కృష్ణ చంద్ర నాయక్ నుంచి 5లీటర్ల నాటుసారా స్వాధీనపరచుకున్నామన్నారు. వీరిని సోంపేట కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. ఈ దాడులలో సోంపేట ఎక్సైజ్ సి.ఐ జి.వి.రమణ, ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ శ్రీనివాస్, టాస్కోఫోర్స్ సి.ఐ మధుకుమార్, సిబ్బంది అరుణ్, భానుప్రసాద్, మార్కారావు, ఉమాపతి పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మందస, ఫిబ్రవరి 12(వార్త):** లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కార్మికులకు రూ.30వేలు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రతా చట్టం చేయాలని, స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మందసలో ర్యాలీ జరిగింది. అఖిల భారత సమ్మె దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా నిరసనలకు పిలుపులో భాగంగా మందస హమాలీ కార్మికులు, సిద్దిగాం, రాధాకృష్ణపురం రైస్ మిల్ కార్మికులు, జీడి కార్మికులు అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, నిరసన ర్యాలీ ఎస్ఆర్ఎస్ఎం జడ్పీ హైస్కూల్ నుంచి పాత ఎంఆర్ఓ ఆఫీస్ వరకు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.దేవేంద్ర, సీఐటీయూ మండల కన్వీనర్ కె.కేశవరావు, సీపీఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యుడు మద్దిల రామారావు, జిల్లా మహిళా సంఘం నాయకురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక, రైతు, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజా సమస్యలు పట్ల ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేసి, ప్రజలను మోసగిస్తే చూస్తూ సహించబోమని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు సోమనాథ్ కమిషన్ సిఫార్సు మేరకు సీటు ప్లస్ 50 ప్రకారం పంటలకు మద్దతు ధర చట్టబద్ధం చేయాలని, రైతులకు వ్యవసాయ కార్మికులకు కౌలు రైతులకు రుణాలను మాఫీ చేయాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని కార్మిక చట్టాలను తుంగలో తొక్కి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 30,000 చెల్లించాలని, ఈఎస్ఐ పిఎఫ్ కార్మికులకు అమలు చేయాలని, అన్నదాత సుఖీభవ 20,000 రూపాయలు రైతులకు వెంటనే వెయ్యాలన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, సేకి యాక్సెస్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, గిరిజనులు వృత్తిదారుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.ధర్మారావు, ఓ.గణేష్, ఎ.కృష్ణ, బి.రామయ్య, కె.బాలకృష్ణ, బి.మల్లేసు, బి.దుర్యోధన, పి.కుర్మారావు, ఆర్.ఏకాశీ, బి.వెంకటేష్, కె.ప్రభావతి, సీహెచ్. చంద్రమ్మ, ప్రభావతి తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.




## అసెంబ్లీకి ముఖం చాటేస్తున్న 11సీట్ల జగన్

### -ఇది పలాయనం కాదా?

### -తెలుగు యువత అధ్యక్షుడు

### ముడిమించి నవీన్ కుమార్ యాదవ్

**మందస, ఫిబ్రవరి 12(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక మాజీ ముఖ్యమంత్రి, 11 స్థానాలకే పరిమితమైన ఒక పార్టీ నాయకుడు, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించలేక, అసెంబ్లీ ముఖం చూడలేక భయపడి పారిపోతుండటం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని పలాస నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ముడిమించి నవీన్ కుమార్ యాదవ్ విమర్శించారు. మందస మండలంలోని హరిపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఎదుర్కొంటున్నది రాజకీయ సంక్షోభం కాదు.. అది ఆయన సొంత గర్వం వల్ల తెచ్చుకున్న నైతిక పతనమన్నారు. గౌరవం అనేది అడిగితే వచ్చేది కాదని, ఇది జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీకి వెళ్లడం అవమానంగా భావిస్తున్న ఆయన ఒక విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలని, లేదా నిబంధనల ప్రకారం రావాలన్నారు. 151 సీట్లు ఉన్నప్పుడు విర్రవీగి, ప్రతిపక్ష గొంతు నొక్కేసిన రోజులు మీకు గుర్తులేవా? నాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి మైక్ కట్ చేసి, అవహేళన చేసిన సంస్కృతి మీదని, నేడు ఎమ్మెల్యే హోదాలో సభకు రావడానికి మీకు అహం అడ్డు వస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మిమ్మల్ని రమ్మని ఆహ్వానిస్తోందని, కానీ సభా సాంప్రదాయాల ప్రకారం ఎమ్మెల్యేగా మీ గొంతు వినిపించే ధైర్యం మీకు లేదా అని ప్రశ్నించారు. ఎందుకంటే, అక్కడ మీరు చేసే తప్పులను ఎండగట్టే బలమైన మెజారిటీ కూటమికి ఉందన్నారు.

### బెంగళూరు ప్యాలెస్ దాటి రాలేని 'ప్రజా సేవ'!

ఎన్నికల ముందు నేనున్నాను.. నేను విన్నాను" అని ఊరూరా తిరిగిన జగన్.. ఓడిపోగానే ఆంధ్ర ప్రజలను వదిలేసి బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమయ్యారని, ప్రజల సమస్యల మీద పోరాడాలంటే ప్రజల్లో ఉండాలన్నారు. కానీ ప్రజల్లోకి వెళ్తే గతం గుర్తుకొస్తుందని, ప్రజాధరణ కరువైందని జగన్ భయపడుతున్నారని, రాష్ట్రంలో ఏదైనా అత్యవసరం ఉంటే తప్ప ఆంధ్రా గడ్డపై కాలు పెట్టని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇది ప్రజలను వంచించడం కాదా? పలాస నుండి ఇచ్ఛాపురం వరకు ఉత్తరాంధ్ర ప్రజలు గమనిస్తున్నారని, మీ పోరాటం కేవలం మీ స్వార్థం కోసమే తప్ప, ప్రజా శ్రేయస్సు కోసం కాదని తేలిపోయిందని, ఎమ్మెల్యే పదవి పోతుందనే భయమే మిమ్మల్ని రప్పిస్తుందా అన్నారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం, ఒక ఎమ్మెల్యే వరుసగా మూడు నెలల పాటు ఒక్కసారి కూడా సభకు హాజరు కాకపోతే సభ్యత్వం రద్దవుతుందని, జగన్ కు ఇప్పుడు ఉన్న అతిపెద్ద భయం అదేనాన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో కాదు.. కేవలం తన ఎమ్మెల్యే హోదాను కాపాడుకోవడానికి, ఉప ఎన్నికలు వస్తే మళ్ళీ ఓడిపోతామనే భయంతోనే కనీసం మూడు నెలలకు ఒక్కసారైనా అసెంబ్లీలో తల చూపించాల్సిన దుస్థితికి జగన్ దిగజారారన్నారు. 151 నుండి 11కు.. గర్వానికి పట్టిన గతి ఇదని, గత ఐదేళ్లలో 151 సీట్ల బలంతో మీరు ప్రదర్శించిన గర్వం, అహంకారం ఈరోజు మిమ్మల్ని 11సీట్ల దగ్గర ఆపేసిందన్నారు. ఇది అవమానం కాదని, ఇది ప్రజలు మీకు వేసిన శిక్ష అని, బిల్లులను అడ్డుకునే బలం లేదని, మాట్లాడితే తప్పులు బయటపడతాయనే భయంతో ఉన్నారని, అందుకే సాకులు వెతుక్కుంటూ అసెంబ్లీకి డుమ్మా కొడుతున్నారన్నారు. మరో మూడేళ్ల పాటు కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పాలన కొనసాగిస్తుందని, చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ పట్టుదల, లోకేష్ వేగం ముందు మీరు నిలబడలేక పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్యాలెస్ రాజకీయాలు వదిలి, ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం నేర్చుకోవాలని, అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలన్నారు. అంతేకాని, సాకులు చెబితే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా ప్రజలు ఇవ్వరని అన్నారు.



## ఒకే రకం పంట పండించే రైతులు సంఘంగా ఏర్పడాలి



**మందస, ఫిబ్రవరి 12(వార్త):** గ్రామాలలోఒకే రకం పంట పండిస్తున్న మహిళా రైతులంతా ఒక సంఘంగా ఏర్పడితే.. సంఘం అవసరాలకు అనుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ద్వారా అవసరమైన శిక్షణ లతో పాటు పరపతి సౌకర్యాలు కూడా కల్పించవచ్చని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ఒకే రకం పంటలు ను పండిస్తున్న రైతులు ఉదాహరణకు కొబ్బరి రైతు లంతా ఒక సంఘంగా, జీడి రైతులంతా ఒక సంఘంగా, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, వేరుశనగ నువ్వులు పొద్దు తిరుగుడు తదితర నూనె గింజలు పంటలను పండిస్తున్న రైతులంతా వేరువేరుగా సంఘంగా ఏర్పడితే, వారి కామన్ అవసరాలకు తగ్గట్టుగా అధిక ప్రయోజనం ఉంటుందని వివరించారు. పంటకు కావలసిన పెట్టుబడి అవసరాలు అయిన విత్తనాలు , ఎరువులు తదితర అవసరాల మేరకు రుణం, అదునాతన యంత్ర పరికరాలు పనిముట్లు, మార్కెటింగ్ సౌకర్యం, ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు మొదలగు అవసరాలకు అనుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య బిజినెస్ ప్లాన్ తయారు చేయించి వారికి లబ్ధి కలిగేటట్లు ప్రణాళిక చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. నేషనల్ రూరల్ లైవ్ లీవుడ్ మిషన్ ద్వారా పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు ఆ ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ చేయించడానికి ప్రాసెసింగ్ యూనిట్లను పెట్టుకోవడానికి మహిళలకు రుణము ఇచ్చి ప్రోత్సహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘ నాయకులు, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజూష రాజు వారసుడు ప్రతాప్ కేసరి సింగ్ దేవ్ కన్నుమూత

### -మందసలో విషాదఛాయలు

### -అలనాటి జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్న పెద్దలు

**మందస, ఫిబ్రవరి 12(వార్త):** మంజూష రాజవంశీయుడు, టెరిటోరియల్ ఆర్మీ మాజీ అధికారి పటాయత్ ప్రతాప్ కేసరి సింగ్ దేవ్(78) కన్నుమూశారు. గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన ఆయన మరణవార్తతో మంజూషా సంస్థానంతో పాటు ఒడిశాలో విషాద ఛాయలు అలముకున్నాయి.

### కుటుంబ నేపథ్యం:

దివంగత రాజా జగన్నాథ రాజమణి రాజ్ దేవ్ ద్వితీయ కుమారుడైన ప్రతాప్ కేసరి సింగ్ దేవ్, ప్రస్తుత మంజూష కల్నల్ రాజా ఛత్రపతి సింగ్ దేవ్ తమ్ముడు. ఆయనకు భార్య పటాయత్ రాణి సునీతా సింగ్ దేవ్, కుమార్తె మయూరిక సింగ్ దేవ్, మనవరాళ్లు శివాంజలి, శ్రీ వర్ధన్ ఉన్నారు.

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు:

పటాయత్ సాహెబ్‌గా అందరితో ఆత్మీయంగా మెలిగే ఆయన మరణవార్త వినగానే, భువనేశ్వర్‌లోని ఖార్వేలనగర్ నివాసానికి బంధుమిత్రులు, అభిమానులు భారీగా తరలివచ్చి నివాళు లర్పించారు. ఆయన గతంలో టెరిటోరియల్ ఆర్మీలో అధికారిగా సేవలందించిన నేపథ్యాన్ని పురస్కరించుకుని, 120 ఐఎన్ఎఫ్ బీఎన్(టీఏ) సైనికులు అంత్యక్రియల్లో పాల్గొని గౌరవ వందనం(గార్డ్ ఆఫ్ హానర్) సమర్పించారు.



### ముగిసిన అంతిమ సంస్కారాలు:

ఆయన పార్థివ దేహానికి పూరీలోని పుణ్యక్షేత్రమైన స్వర్గద్వార్ వద్ద అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని కోల్పోవడం పట్ల పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

## రైతులకు సైకిల్ వీడర్ల పంపిణీ



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద నిర్వహిస్తున్న క్లస్టర్ డెమోన్స్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు సైకిల్ వీడర్లు వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ యంత్రాల ద్వారా కలుపు నియంత్రణను సులభతరం చేసి, కూలీ ఖర్చులు తగ్గించి, పంట నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు సైకిల్ వీడర్ సరైన వినియోగ విధానం, సంరక్షణ పద్ధతులు, సమయానికి కలుపు నియంత్రణ ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. చిరు ధాన్యాల పంటలో ఆధునిక సాగు పద్ధతులు, క్లస్టర్ డెమోన్స్ట్రేషన్ ద్వారా పొందే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొని తమ పొలాల్లో యాంత్రీకరణను అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ చర్యల ద్వారా పంట దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు.. రైతు సేవా కేంద్రం ఇన్ చార్జ్ జీవన జ్యోతి లోపింటి పద్మనాభం, గిన్ని బాలరాజు కీర్తిపురం, కొలిగం, బొడ్డబడ, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదకి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 (వార్త):** కవిటి మండలం నెలవంక పంచాయితీలో సీమూరు కి చెందిన తెప్పల శ్యామసుందర్ కుటుంబం కూలి పని చేసుకొని పూట గడిపే నిరుపేద కావడం ఆర్థిక స్థోమత సరిపోక,తినడానికి లేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న జి ఎస్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలుఆర్థిక సహాయం అందించారు.

## వీనుల విందుగా అన్నమయ్య పదార్చన



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 (వార్త):** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కళ్యాణం ప్రాజెక్ట్ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం లో భాగంగా బుధవారం శ్రీకాకుళం ఎం పి ఎల్ గ్రౌండ్ సెవెన్ రోడ్ జంక్షన్ లో టిటిడి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీనివాస కళ్యాణ మహోత్సవం లో భాగంగా సాయంత్రం మూడున్నర నుండి 5 గంటల వరకు ఏకధాటిగా అన్నమయ్య సంకీర్తన రవళిని ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన వెంకటేశ్వర అన్నమయ్య భక్త బృందం చిన్నా గళం అన్నమయ్య సంకీర్తనలు వీనులకు విందుగా ఆలపించారు. భక్తులను మంత్రముగ్ధులను చేశారు ఈ కార్యక్రమంలో ఇంత చక్కని అవకాశాన్ని అందించిన టిటిడి యాజమాన్యానికి చిన్నా గురు స్వామి దంపతులు గాత్రధారులు మణి కుమారి కీబోర్డు హేమంత్ కుమార్ బాడిత్య తబలా నిత్యానంద బాధిత్యాలు ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో టిటిడి వేద పండితులు చే సత్కార కార్యక్రమం కళాకారులకు జరిపించారు.

## సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయరూ..!

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 (వార్త):** ఫాజిల్‌భాగ్‌పేట-నారాయణ తిరుమల సీసీ రోడ్డు పూర్తిగా శిథిలమైంది. ఒక భాగం పూర్తిగా మరమ్మతు నోచుకోక స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బంది వారు తగు చర్యలు తీసుకొని మరమ్మతులు చేయాలని, స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ

**సోంపేట ఫిబ్రవరి 12(వార్త):** శ్రీ కోదండరామ ఆలయ కమిటీ చైర్మన్ బీన ఆనందరావు కృషితో ఆలయం ప్రక్క వీధి నుంచి వెళ్లే మార్గాన్ని ఆక్రమణలు తొలగించి మరింత విస్తరించారు. చాలాకాలంగా అత్యంత ఇరుకుగా ఈ రహదారి ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. ఇరువైపులా ఉన్న దేవాదాయ శాఖ స్థలాలను ఇష్టానుసారంగా ఉపయోగించుకోవడం వలన మధ్యలో ఉన్న రోడ్డు కుచించుకుపోయి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కూడా తప్పించుకునే పరిస్థితి లేకుండా పోతుంది. ఈ సమస్య పరిష్కారం పై చైర్మన్ ఆనందరావు ప్రత్యేక దృష్టి సారించి బుధ గురువారాల్లో యంత్ర సహాయంతో ఆక్రమణలు తొలగించి రోడ్డును వెడల్పు చేసి ఇనుపకంచెను ఏర్పాటు చేశారు. త్వరలో కొత్తగా సిమెంట్ రహదారి నిర్మాణం చేయిస్తామని ఆనంద్ తెలిపారు. దీని పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.



# ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక చేయూత

### రూ.4.07 లక్షల చెక్కును అందజేసిన్న ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12(వార్త):** జిల్లా పోలీసు శాఖలో హోంగార్డుగా సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు కె. శంకర్ రావుకు ఆర్థిక చేయూతగా రూ.4,07,000/-ల చెక్కును జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. జిల్లాలో హోంగార్డు సిబ్బంది స్వచ్ఛందంగా తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును విరాళంగా సమకూర్చి ఈ మొత్తాన్ని సేకరించడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కె. శంకర్ రావు పోలీసు శాఖలో అంకితభావంతో, నిబద్ధతతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.రిటైర్డ్ హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు హోంగార్డులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును అందించడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి చర్యలు పోలీసు కుటుంబంలో ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, అవసర సమయాల్లో పరస్పరం అండగా ఉన్నామనే నమ్మకాన్ని బలపరుస్తాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి సి.హెచ్. గోపినాథ్, హోంగార్డు ఆర్ఎస్ఐ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**పలాస, ఫిబ్రవరి 12 (వార్త):** కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కాశీబుగ్గ పోస్ట్ మాస్టర్ కే రాజేష్ అన్నారు. గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మద్దతుగా కాశీబుగ్గ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో పోస్ట్ మాస్టర్ కె. రాజేష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 29 పాత కార్మిక చట్టాలను 4 కొత్త లేబర్ కోడ్‌లుగా ఏకీకృతం చేశారని తెలిపారు. యూనియన్లు ఈ కోడ్‌లను రద్దు చేయాలని, డిమాండ్ చేస్తున్నాయని, ఎందుకంటే అవి కార్మికుల హక్కులను బలహీనపరుస్తాయని చెప్పారు. ఒక్క రోజు సమ్మె నేపథ్యంలో జరిగిందని ఏఐజిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యన్.నందికేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు రాము, ప్రకాశరావు, యరన్ కుమార్, చరణ్, సుష్మా, పలాస,కాశీబుగ్గ, అక్కుపల్లి, బ్రాహ్మణతర్ల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ



**నరసన్నపేట, ఫిబ్రవరి 12(వార్త):** మడపాం టోల్ ప్లాజా వద్ద చీస ఖు సదరన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై గణేష్, మోటార్ వెహికల్ అధికారి సంజీవరావు పాల్గొని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని, రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు గాయాలు కాకుండా కాపాడుతుందని వివరించారు. రహదారులపై ప్రమాదాలు తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీస ఖు సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచాలని అధికారులు తెలిపారు.

### మహాశివరాత్రి సందర్భంగా

## డే అండ్ నైట్ క్రికెట్ పోటీలు

### - క్రీడా మైదానం సిద్ధం

**నరసన్నపేట, ఫిబ్రవరి 12(వార్త):** నరసన్నపేట జూనియర్ కళాశాల క్రీడా మైదానం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న డే అండ్ నైట్ క్రికెట్ పోటీలకు సిద్ధమవుతోంది. ఈనెల 15న టెన్నిస్ బాల్‌తో నిర్వహించే ఈ మ్యాచ్‌లను వైపీఎల్ (గ్రా) పేరుతో నిర్వహిస్తున్నట్లు వైఎంసీఏ కార్యదర్శి చిట్టిబాబు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నుంచి మొత్తం 14 జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన వివరించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీడా మైదానాన్ని సక్రమంగా సిద్ధం చేసి, రాత్రి మ్యాచ్‌ల కోసం తగిన వెలుతురు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా క్రీడాభిమానులకు ఉత్సాహభరితమైన పోటీలను అందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### - సమ్మె విజయవంతం
### - పలాసలో పోటెత్తిన కార్మిక, ప్రజా సంఘాలు




**పలాస, ఫిబ్రవరి 12 (వార్త):** కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పలు కార్మిక సంఘాలు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలాసలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించాయి. సమ్మెలో కార్మిక సంఘాలు, ప్రజ సంఘాలతో కె టి రోడ్డు అంతా కార్మికుల దండుతో పోటెక్కాయి. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా జరిగింది. పలాస కేంద్రంగా అన్ని జీడి పరిశ్రమలు పూర్తిగా మూత బడ్డాయి. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, మున్సిపల్, హమాలీ తదితర కార్మికులు సమ్మె చేసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు. పలాస ఆర్ టిసి కాంప్లెక్స్ నుండి కె టి రోడ్ మీదుగా పాత బస్టాండ్ వరకు కార్మిక ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, జిల్లా కమిటీ సభ్యులు యన్ మోహనరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె మోహనరావు, టి భాస్కరరావు, సిపిఐ యం యల్ న్యూ డెమోక్రసీ నాయకులు వంకల మాధవరావు, లిబరేషన్ నాయకులు టి సన్యాసిరావు, ఏఐసీసీటియూ నాయకులు కె లోకనాదం, యన్ జి ఓ యూనియన్ నాయకులు బి గోపాల్, తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల లాబాల కోసం లేబర్ కోడ్స్ తేవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ఉపాది భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో శ్రీనివాసరావు, యు టి యఫ్ నాయకులు కె రమేష్, జి కొండందరావు, యల్ ఐ సి యూనియన్ నాయకులు యన్ సుబ్బారావు, జె మదన్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు యం మంజులాకుమారి, బి సునీత, డి సునీత, ఆశ యూనియన్ నాయకులు యం లావణ్య, పి రమణమ్మ, వై హేమలత, బి లక్ష్మి, మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ నాయకులు బి శశిరేఖ, పి భూదేవి, పి భానమ్మ, క్యాష్యూ లేబర్ యూనియన్ నాయకులు అంబటి కృష్ణమూర్తి, కె రాము, క్యాష్యూ లేబర్ అసోసియేషన్ నాయకులు అంబటి ఆనంద్, సిస్టు గోపి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు బి స్వాతి, స్వప్న, మున్సిపల్ యూనియన్ నాయకులు సి హెచ్ మురగన్, కె ఈశ్వరరావు, బి కుర్మారావు,పి కె యస్ నాయకులు పి దుర్యోధన, ఐద్వా నాయకులు యన్ ధిల్లేశ్వరి, రైతు సంఘం నాయకులు టి అజయ్ కుమార్, పిఓడబ్ల్యూ నాయకులు పి కుసుమ, ఐయఫ్ టి యు నాయకులు జె వీరాస్వామి, ఆటో యూనియన్ నాయకులు కె వెంకటరావు, అప్పారావు, కళాకారులు కె హేమసూదన్, కె బాలాజీరావు తదితరులుతో పాటు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొంతెడుతున్న బొంతు

### - ఆ గ్రామంలో తాగునీటి సంక్షోభం
### - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన



**సారవకోట, ఫిబ్రవరి 12(వార్త):** బొంతు గ్రామంలో వేసవి రాకముందే తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం పాడైపోవడంతో పాటు, ఇటీవల జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటా ఏర్పాటు చేసిన కుళాయిలకు పైపులైన్లు అనుసంధానం చేయకపోవడం వల్ల తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ అవసరాలకు కూడా నీరు దొరకక ఇళ్లలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవి కాలం సమీపిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలజీవన్ మిషన్ వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కీలక పథకాలు గ్రామాలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్నప్పటికీ, సమగ్ర ప్రణాళిక లేకపోవడం మరియు అనుసంధాన లోపాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చడంలో విఫలమవుతున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాడైన రక్షిత మంచినీటి పథకాన్ని పునరుద్ధరించి, జలజీవన్ మిషన్ పైపులైన్లను సక్రమంగా అనుసంధానం చేసి గ్రామానికి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీరు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేకపోతే వేసవి కాలంలో సమస్య మరింత ఉధృతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ

**నరసన్నపేట, ఫిబ్రవరి 12(వార్త):** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మె నేపథ్యంలో గురువారం నరసన్నపేటలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, వంట ఏజెన్సీ కార్మికులు మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని, కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని నేతలు ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, భద్రత, వేతన హక్కుల పరిరక్షణ కోసం ఈ సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ర్యాలీలో కార్మికులు విరివిగా పాల్గొని నినాదాలు చేశారు. ఇదే సందర్భంగా కార్మిక వర్గాల సమ్మెకు యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (ఖుఖీ) మద్దతు ప్రకటించింది. శ్రీకాకుళం ఖుఖీ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మిక సంఘాలు చేపడుతున్న పోరాటం న్యాయబద్ధమైనదని, కార్మికుల హక్కుల కోసం ఖుఖీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.



## పోలాండ్, ఇండియన్ స్నేహితుల ఔదార్యం

### -బహడపల్లి పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం



**మందస, ఫిబ్రవరి 12(వార్త):** పోలాండ్, ఇండియన్ దేశాలకు చెందిన ఇద్దరు స్నేహితులు ఔదార్యం చూపారు. దేశాలు వేరైనా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేశారు. ఓ విదేశీయుడు, భారతీయుడు కలసి చూపించిన ఉదారతను స్థానికులు అభినందిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లి గ్రామానికి చెందిన సాలిన మాధవరావు, పోలాండ్ దేశానికి చెందిన థామస్ ఇద్దరు మంచి స్నేహితులు. పోలాండ్ లో మాధవరావు పని చేస్తున్నప్పుడు ఇద్దరి మధ్య స్నేహం కుదిరింది. దీంతో థామస్ ఇండియా వస్తాననడంతో మాధవరావు, థామస్ కలసి భారత్ వచ్చారు. ఉద్దానాన్ని చూసిన థామస్ ఎంతో ఆనందపడుతున్నారు. ప్రభుత్వ విద్య అమలుపై ఆయన ఫిదా అయ్యారు. అప్పటికే మాధవరావు తన ముగ్గురు పిల్లలు సాలిన వైష్ణవి, చైత్ర, భార్గవ్ లను తను చదువుకునే బడిలో చదివిస్తుండడంతో ఆయన స్నేహితుడు పోలాండ్ దేశస్థుడు తామస్ ఇరువురు కలిపి సుమారు 20వేల రూపాయలు విలువ చేసే సౌండ్ సిస్టంను పాఠశాలకు అందించారు. బడి రుణం తీర్చుకుందాం అనే భావనతో 20,000 విలువచేసే సౌండ్ సిస్టం అందించినట్లు దాతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిద్దరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డోల కేశవరావు, గ్రామస్తులు అభినందించి, సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ కృషితో ఆలయం ముస్తాబు

### -లోకనాశ్వర ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు



**సోంపేట ఫిబ్రవరి 12(వార్త):** సోంపేటలో గల శ్రీ లోకనాథేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు దాతలతో పాటు సోంపేట పట్టణ శ్రీ శయన సంఘం అధ్యక్షులు రేల నారాయణరావు ప్రత్యేక కృషితో ఆలయం ముస్తాబు అవుతోంది. ఆలయానికి అందమైన రంగులతో పాటు చదువు పందిళ్లు ఏర్పాటు కోసం శాశ్వతంగా ఉండేలా ఇనుప చూవ్వలతో శాశ్వతంగా పందిరి ఏర్పాటుకు నారాయణరావు నిధులు వెచ్చించారు. దీనిపట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. మహాశివరాత్రి సందర్భంగా లోకనాథేశ్వర ఆలయానికి పోటెత్తే భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణరావు తెలిపారు.


## ఘనంగా మహాలక్ష్మి జాతర



**సరుబుజ్జిలి, ఫిబ్రవరి 12(వార్త):** బుడివలసలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు జాతర సందర్భంగా ఆలయల ధర్మకతలు బురాడ అప్పారావు, దమయంతి దంపతులు, ఆర్గనైజర్ తులగపు ధనుంజయ్ ఆధ్వర్యంలో జాతర ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం 4:00 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. అంతరం ఆలయం ధర్మక్తలకు,గ్రామ పెద్దలకు, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిసినీ చంద్రమోహన్ ( ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు ) ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళి మోహన్, బగ్గ అప్పలరాజ , వాడవలస వెంకటేష్, తులగపు శ్రీనివాస్,+ శాంతి రావు,మిన్నరావు, సత్య,నాయుడు,రాంబాబు, గ్రామ పెద్దలు,మండల నలుమూలలో ప్రజలు పాల్గొనడం జరిగింది.

## దరివాడ పాఠశాలను ఎంఈఓ తనిఖీ

**జలుమూరు, ఫిబ్రవరి 12(వార్త):** దరివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యా అధికారి (ఎంఈఓ) బమ్మిడి మాధవరావు గురువారం సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న ఆయన ముందుగా విద్యార్థుల హోంవర్క్‌ను పరిశీలించి పాఠ్యాభ్యాసంలో మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రతిరోజు తప్పనిసరిగా హోంవర్క్ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బోధన పద్ధతులు, విద్యార్థుల అభ్యాస స్థాయిని కూడా సమీక్షించారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఏ-4 (ఫీూ-4) పరీక్షల తీరును పరిశీలించి విద్యార్థులు ఎలా పరీక్షలు రాస్తున్నారో గమనించారు. పరీక్షలు పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించాలన్నారు. విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయడానికి ఉపాధ్యాయులు తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ పేర్కొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగం ఏర్పాట్లపై జడ్పీ సీఈవో సమీక్ష

### - భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**జలుమూరు, ఫిబ్రవరి 12(వార్త):** శ్రీముఖలింగం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మధుకేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను జడ్పీ సీఈవో వి. సత్యనారాయణ, డీపీవో సౌజన్య భారతిలు గురువారం పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో చేపట్టిన ఏర్పాట్లను ప్రత్యక్షంగా సందర్శించి అధికారులతో సమీక్షించారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పారిశుధ్య పనులు, తాగునీటి సదుపాయాలు, ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు ఎంపీడీవో చిన్నమ్మడు, సర్పంచ్ సతీష్, ఈఓ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## సుందరాపురం ప్రాథమిక పాఠశాల తనిఖీ

### -వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎంఈవో



**నరసన్నపేట, ఫిబ్రవరి 12(వార్త):** నరసన్నపేట మండలంలోని సుందరాపురం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) ఉప్పాడ శాంతారావు గురువారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఆయన, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్ (ఖీచీ) కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి అమలు తీరుపై సూచనలు చేశారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్స్ పుస్తకాలు, పాఠశాల నిర్వహణ రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను కూడా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన బోధన విధానాలు అనుసరించాలని, ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈవో సూచించారు. పాఠశాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యా లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

## సకాలంలో విధులకు హాజరు కావాలి

### - సచివాలయ సిబ్బందికి డిప్యూటీ ఎంపీడీవో ఆదేశం



**సారవకోట, ఫిబ్రవరి 12(వార్త):** సారవకోట మండల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతిరోజూ సకాలంలో విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ ఎంపీడీవో సంతోశ్ కుమార్ సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి నిర్ణీత కాలంలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, సమయానికి అందించడంలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఇంటి పన్నులు, దుకాణాల పన్నులు శాతం వందకు వంద వసూలు చేయాలని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సిబ్బంది పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో సంతోశ్ కుమార్ తెలిపారు.

## శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో అనధికార విరాళాల వసూళ్లపై హెచ్చరిక

### - భక్తులు జాగ్రత్తగా ఉండాలని అర్చక సంఘం విజ్ఞప్తి



**జలుమూరు, ఫిబ్రవరి 12(వార్త):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనధికారికంగా విరాళాలు సేకరిస్తున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. శ్రీముఖలింగం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమను పెద్దమనుషులుగా పేర్కొంటూ, ఉత్సవాల నిర్వహణ పేరిట ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు, గతంలో విరాళాలు అందించిన దాతల నుంచి రహస్యంగా నిధులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందని దేవస్థానం అర్చక సంఘం వెల్లడించింది. ఈ చర్యలు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన అర్చక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాయుడు గారి రాజశేఖర్, భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనధికారిక వ్యక్తులకు విరాళాలు అందిస్తే ఆ నిధులు శ్రీముఖలింగేశ్వర స్వామివారికి చెందవని స్పష్టం చేశారు. ఇప్పటికే కొందరు దాతలు జిల్లా కలెక్టర్ ద్వారా అధికారికంగా విరాళాలు అందజేస్తున్నారని తెలిపారు. కావున భక్తులు విరాళాలు ఇవ్వాలనుకుంటే జిల్లా కలెక్టర్‌కు లేదా దేవస్థానం వద్ద ఆలయ ఈవో, పెద్ద పూజారులు, ట్రస్టు సభ్యుల సమక్షంలో మాత్రమే అందజేయాలని సూచించారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసుకునే ప్రయత్నాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని అర్చక సంఘం పిలుపునిచ్చింది.

## కంచిలి పి.హెచ్.సి అభివృద్ధికి తీర్మానాలు

**కంచిలి ఫిబ్రవరి 12(వార్త):** కంచిలిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి పనులకు గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు స్థానిక ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. స్థానిక సర్పంచి తో పాటు ఎంపీడీవో తిరుమలరావు, వైద్యులు సిబ్బంది తో నిర్వహించిన ఈ సమావేశంలో 1,75,000తో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేపట్టారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ఆప్యాయతగా పలకరించి చక్కనైన సేవలను అందించాలని కోరారు. రోగులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు.



# కిడ్నీ వ్యాధులను అరికట్టేందుకు సడలని సంకల్పం

### -పలాస కిడ్నీ పరిశోధన కేంద్రానికి వైద్య సిబ్బంది నియామకానికి ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి

### -సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబుతో భేటీ

**పలాస, ఫిబ్రవరి 12(వార్త):** ఆమె ఎక్కడున్నా.. పలాస నియోజకవర్గ సమస్యల పరిష్కారానికే అహర్నిశలు ఆలోచిస్తుంటారు. దశాబ్దాల పాటు ఉద్దాన ప్రాంతాన్ని పట్టిపడిస్తున్న కిడ్నీమహమ్మారిని అరికట్టేందుకు సడలని సంకల్పంతో ముందుకెళ్తున్నారు ఎమ్మెల్యే గౌతు శిరీష. ఈ క్రమంలో గురువారం తాడేపల్లి లో సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబుతో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రానికి అవసరమైన వైద్య పరికరాలను ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమకూర్చినట్టు చెప్పారు. కిడ్నీ పరిశోధనలు చేపట్టేందుకు యంత్రాంగం కూడా సిద్ధమవుతున్న తరుణంలో అక్కడ వైద్య నిపుణుల భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇటీవల కలెక్టర్ పర్యటించి మౌలిక వసతులు, దిగువస్థాయి సిబ్బందిని నియమిస్తామని ప్రకటించినట్టు గుర్తు చేసారు. ఇక్కడి పరిశోధన కేంద్రంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించే సమర్థ్యమున్న అధునాతన వైద్య పరికరాలను కూటమి ప్రభుత్వ నేత్రుత్వంలో ఏర్పాటు చేసినట్టు చక్రధర్ బాబుకు వివరించారు. వైద్య నిపుణులను పలాస కిడ్నీ ఆస్పత్రిలో నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు.



# శ్రీముఖలింగం భక్తులకు రవాణా కష్టాలు

### - సాయంత్రం తర్వాత బస్సుల లేక ఇబ్బందులు

**జలుమూరు, ఫిబ్రవరి 12(వార్త):** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంకు వెళ్లే భక్తులు సాయంత్రం తర్వాత తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, ప్రాథమిక రవాణా సదుపాయాల లోపంతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీముఖలింగం రూట్లో సాయంత్రం ఒకే బస్సు నడుస్తుండగా, అది సాయంత్రం 6 గంటలకే చివరి సర్వీస్ ముగుస్తోంది. సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత అక్కడి నుంచి బస్సు సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో, సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన భక్తులు తిరుగు ప్రయాణంలో నానా అవస్థలు పడుతున్నారు. ఆలయ దర్శనం అనంతరం గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశముందని వారు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, కుటుంబాలతో వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తక్షణమే స్పందించి శ్రీముఖలింగం నుంచి కనీసం రాత్రి 8 గంటల వరకు బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యపై స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సాయంత్రం, రాత్రి సమయాల్లో అదనపు బస్సు సర్వీసులు ప్రారంభించడం అత్యవసరమని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది.

# టీడీపీతోనే విద్యుత్ బాధితులకు పరిహారం



**కంచిలి, ఫిబ్రవరి 12(వార్త):** కంచిలి మండలం తలతంపర పంచాయతీ చిల్లుపుట్టుగా గ్రామంలో గత ఏడాది జరిగిన అమ్మవారి సంబరాల్లో విద్యుత్ షాక్ తో ఇద్దరు పిల్లలతో పాటు ముగ్గురు వ్యక్తులు చనిపోయిన ప్రమాద ఘటనకు సంబంధించి బాధిత కుటుంబాలకు మంజూరైన ఎక్స్‌గ్రేషియా మా పార్టీ నేతల కృషి అంటూ టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు, మర్రిపాటి పూర్ణ చంద్ర హరిబాబు బెందాళం రమేష్ టివి రమణ తదితరులు గురువారం ఉదయం ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను కలిసి పరిహారం మంజూరు పత్రాలను అందించి వారికి భరోసా కల్పించారు.

ఈ విషయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు తదితరుల కృషి అమోఘమని అన్నారు. మాదిన రామారావు పట్టు వదలని విక్రమార్కుడిలా ఎన్ని పనులు ఉన్నా సరే పక్కనపెట్టి చిల్లుపుట్టుగా బాధితుల కోసం నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఒక్కొక్కరికి ఐదు లక్షలు చొప్పున మొత్తం 15 లక్షల రూపాయలు పరిహారం మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్టీయూ వినతి


### -ఆన్‌లైన్ పనుల ఒత్తిడి తగ్గించాలని విజ్ఞప్తి

**నరసన్నపేట, ఫిబ్రవరి 12(వార్త):** నరసన్నపేట మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పీఆర్టీయూ (గ్రా=ఖ) మండల నాయకులు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. బుధవారం నరసన్నపేట ఎంఆర్సీ (వీ=జ) కార్యాలయంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఆన్‌లైన్ పనుల అధిక ఒత్తిడి కారణంగా ప్రధానోపాధ్యాయుల విధులకు ఆటంకం కలుగుతోందని, బోధనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. పరిపాలనా, సాంకేతిక పనులు పెరగడంతో పాఠశాలలలో విద్యా నాణ్యతపై ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. ఉపాధ్యాయుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయుల సంక్షేమం కీలకమని, వారి సమస్యలు పరిష్కారమైతేనే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పీఆర్టీయూ నేతలు పేర్కొన్నారు.



## వంశధార నిర్వాసితులను ఆదుకోండి

* నిర్వాసితులపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించాలి * వారి త్యాగ ఫలితమే నేడు వంశధార ప్రాజెక్టు * 20 ఎకరాలు ఉన్న రైతు నేడు వలస కార్మికుడు * 2013 భూ సేకరణ చట్టం అంటూ ప్రజలను మభ్యపెట్టిన సైకో వైసీపీ ప్రభుత్వం * ప్యాకేజీ సక్రమంగా అందని కుటుంబాలను ఆదుకోవాలి * పునరావాస కాలనీలో రెండు సెంట్లు ఇచ్చిన వారికి అదనంగా మరో మూడు సెంట్లు కేటాయించాలి * గత ప్రభుత్వం అదనపు పరిహారం అంటూ వైసీపీ నాయకులకు దోచిపెట్టింది * నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఎంజీఆర్




**పాతపట్నం, ఫిబ్రవరి12 (వార్త):** వంశధార నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గట్టిగా వినిపించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో భాగంగా గురువారం పాతపట్నం నియోజకవర్గంలో వంశధార ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన త్యాగపరులు వంశధార నిర్వాసిత రైతులని అసెంబ్లీలో కొనియాడారు అలాగే వంశధార ప్రాజెక్టు పనులు 99 శాతం పూర్తయినప్పటికీ నేటికీ సక్రమంగా ప్యాకేజీ గానీ, పునరావాస కాలనీలో ఇళ్ల స్థలాల కేటాయింపులు జరగలేదని తక్షణమే తమ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విన్నవించారు. అలాగే గతంలో ప్రాజెక్ట్ నిర్మాణంలో సమస్యలపై పోరాడిన రైతులపై అప్పట్లో కేసులు పెట్టడం జరిగిందని నేడు కేసులతో రైతులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం గుర్తించి తక్షణమే నిర్వాసిత రైతులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. గత వైసిపి సైకో ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం అంటూ నిర్వాసితులను మోసం చేసి అధికారం చేపట్టి అదనపు పరిహారం పేరిట వైసీపీ నాయకులకు దోచి పెట్టడం జరిగిందని దీనిపై విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు కూడా అదనపు పరిహారం కింద లక్ష రూపాయలు చెల్లించాలని తెలిపారు, వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి భూములిచ్చిన రైతులు నేడు దుర్భర జీవితాలను గడుపుతున్నారని గతంలో 20 ఎకరాలు కలిగిన రైతు నేడు భవన నిర్మాణ కార్మికులుగా హైదరాబాద్,చెన్నై వంటి నగరాలలో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులు, రైతుల త్యాగాలను గుర్తించి న్యాయం చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ఎమ్మెల్యే విన్నవించారు. దీనికి సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారు. తక్షణమే వంశధార నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యేకు ధన్యవాదాలు..



పాతపట్నం నియోజకవర్గంలోని వంశధార ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసిత రైతుల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుకు పాతపట్నం నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు కేటి రామారావు, పాతపట్నం మండల అధ్యక్షులు రౌతు షణ్ముఖరావు, మెలియాపుట్టి మండల అధ్యక్షులు వట్టికుళ్ళ కళ్యాణ చక్రవర్తి, హిరమండలం అధ్యక్షులు వావిలపల్లి వెంకట సాయికుమార్, లక్ష్మీనర్సుపేట మండల అధ్యక్షులు బైరి హరీష్ కుమార్, కొత్తూరు మండలం అధ్యక్షులు శేపాన విక్రమ్ అభినందనలు తెలిపారు.

## 17న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12(వార్త):** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన స్థానిక శాంతి నగర్ కాలనీలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-13, 15, 17, 19 విభాగాల్లో బాలురు, బాలికలకు విడివిడిగా ఈ పోటీలు జరుగుతాయని, ఆసక్తి గల జిల్లా క్రీడాకారులు తప్పనిసరిగా 'sports.ap.gov.inµ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 21న తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7680075375, 9390352942 నంబర్లను సంప్రదించవచ్చు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546